## బాలుర రోగాలు చికిత్సలు

పాలుకక్కుట: ధనియాలు, వాము, జీలకర్రను సమానముగా తీసుకొని కొత్త పెంకులో వుంచి కుంపటి యందు పెట్టి బాగా వేడిచేసి వస్త్రఘాలితము పట్టి వుంచికొని చిటికెడు బూడిదను చనుబాలలో కలిపి పట్టించినపాలు కక్కుట, అజీర్ణము, కడుపుబ్బు నివారించును.

వాంతులు విరోచనాలు: అగుచుండిన, పట్టి గింజలువేడిచేసి తీసిన పప్పు చూర్ణము, వరిపెలాలు, మామిడి తెన్కపప్పు, యాలకుల చూర్ణము వీని నాలుగు చూర్ణించి వస్త్రఘాలితము చేసి పిల్లల వయసును బట్టి చిటికెడు పొడిని పాలతోగాని, తేనేతోగాని నాకించిన వాంతులు విరోచనములు నివారించబడును.

కడుపునొప్పికి: గోరోజనముగాని లేక ఇంగువ పాలనుగాని కొద్ది మోతాదుగాపట్టించినచంటి బిడ్డల కడుపు నొప్పులు తగ్గును

దగ్గులు తెల్లజిల్లే డుపూవునుగాని, మొగ్గనుగాని వంటాముదములో వేసి కాచివుంచుకొని ఉగ్గు ఆముదముక్రింద వాడిన దగ్గులు నివారించును.

నేత్రరోగములు: పచ్చి పసుపు గంధము, కరక్కాయ, వెల్లు ల్లి నల్ల మందు నీళ్ళతో చాది రాగిపల్లె మునకు రాసి ఎత్తు బెట్టిక్రింద ఆవునేతి దీపముతో జేసెడు కాతుకలను తెలిసియుండిన వారిచే చేయించి పెట్టిన దురదలు మున్నగునవి నివారించును.

సర్పిరోగాలకు: పైడి ప్రత్తి గింజలు మాడ్చిన మసిని ఆవు నేతిలో కలిపి వ్రాసిన నివారించును.

చెవిపోటుకు: శొంఠిరసము పోసిన చేపోటు నివారించబడును. మరియు పండు జిల్లె దాకునువెచ్చ జేసి పసరుగాపింది పోసిన నివారించును, ఆముదములో వెల్లు ల్లి చెంగల్వకోష్టు ను వేసి కాచి పోసిన హరించును. రుద్రజదాకులో పిప్పలి ఒకదానిని వేసి నూరి ఆపసరును చెవిలో పోసిన నిమిషమునకు వేడెక్కును వేడి చల్లా రినతరువాత ఆ పసరు వంచి వేయవలెను. చీము, పోటు, నొప్పి నివారించును.చేచుట్టు పైన శొంఠిగంధమును పట్టుగా వేయవలెను. వాపు నివారించును.

sakalapoojalu

బాలపాప రోగములకు: కొద్దిగా శుద్ధి చేసిన రసకర్పూరము ఆముదముతో పట్టించవలెను నోరు బిట్టగరచుకున్నచో నవాసాగారము, సున్నము కలిపి ముక్కునకు వాసన చూపించావలెను. నోరు విప్పుకొనును. శ్లేష్మము తెరపి ఇచ్చును. తెమడను తీయుచుండవలెను.

అశ్వగంధ ఘ్రుతము: పెన్నేరు గడ్డలను దంచి కొంచెము నీరు పోసి ఒక కుండ యందు వేసి కశాయముగా కాచి ఎనిమిదవ వంతు మిగిలే వరకు మరుగ బెట్టి కశాయమునకు ఆవుపాలు నాలుగు లీటర్లు, ఒక కిలో ఆవునెయ్యి కలిపి దానిని పొయ్యిపై వుంచి పాలు కషాయము ఇంకేవరకు కాచి దింపి అందుగల నేతిని బాగుగా తీసి వడకట్టి సీసాలో భద్ర పరిచి వుంచుకోవలెను. దీనినే అశ్వగందాది ఘ్రుతము అందురు. దీనిని ఒక స్పూనుతీసి బిడ్డలకు ఉదయము సాయంకాలమునందు పెట్టుచుండినపిల్లలకు ఆరోగ్యవంతముగా బలిష్టముగా అగుదురు. పెన్నేరు గడ్డలు సకల దోష పరిహారము గావించును.

అజీర్ణములకు: వాముపువ్వునుగాని, వాము రసముగాని శొంఠి కశాయమునుగాని కాచి అందొక తేనె చుక్కను వేసి పట్టించినఅజీర్తి, పులి త్రేనుపులు నివారించును.

అతిసారములకు: శొంఠి, అతివాస, తున్గా ముస్థలు వట్టివేరు కొడిష పాలవిత్తు లుసమాన భాగములుగా కషాయము పెట్టి దానిని బాగుగా కాచి దించి పిల్లల వయస్సును అనుసరించి ఇచ్చిన అతిసారములు రక్త గ్రహనులు, బంక విరేచనములు నివారించబడును.

అపస్మారరోగములకు: బూడిద గుమ్మడి రసమునండు యష్టి మధుర చూర్ణమును వేసి రెండుపూటలా వారము రోజులు త్రాగించిన తగ్గును లీడా ఆవు నెయ్యి, పెరుగు, పాలు, పేడ పిండిన రసము వీనిని కాచి వదియగట్టి జాగ్రత్త పెట్టి తగుమాత్రము పిల్లలకు త్రాగించిన జ్వరములు, ఉన్మాదము, అపస్మారము హరించును.

కామెర్లకు: గుంటగరిగేడాకు, పిరియాలు నూరి చిన్న చిన్న మాత్రలుగా చేసి గేదె పెరుగుతో నిచ్చిన కామెర్లు తగ్గును ప్రతి దినము ఉదయ కాలమునందే మాత్రలు సేవించవలెను. పథ్యం మూడుదినములు చప్పిడి, వేచిన ఉప్పు కందికట్టు, కందిపప్పు తినిపించవలెను.

ఉబ్బు కామెర్లకు : కాటుక రోహిణి చూర్ణముతో పంచదార కలిపి ఇచ్చిన ఇవి తగ్గును

sakalapoojalu

పచ్చ కామెర్లకు: ఆదొండ దుంప, మిరియాలు నూరి గాచ్చాకాయంత మాత్రను మూడు దినములు ఉదయపు పూటనే ఇవ్వవలెను. పథ్యము పాటించవలెను.

కాలిన పుండ్లకు: సున్నపుతేటలో కొబ్బరినూనె గాని, నువ్వుల నూనెగాని వేసి రంగరించిన నెయ్యి వలె పేరును. దానిని కోడి ఈకతో పుండ్ల పై అద్దినకాలిన పుండ్లు నివారించును.

గదవ బిళ్లలకు: పెద్ద అవిసె ఆకు పసరును దూదితో తడిపి వేయవలెను.

తలనొప్పికి: హారతి కర్పూరము పూదీనా పువ్వును కలిపి రంగరించిన నీటిని వెంటనే కనతలకు మర్దించిన నయమగును.

sakalapoojalu